క్లుప్తంగా

నియామకం



కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో రామదాసుగౌడ్

ఆల్విన్‌కాలనీ: పాపయ్యకాలనీకి చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేటర్ రామదాసును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో దేవేందర్, మల్లారెడ్డి, వెంకటస్వామి గౌడ్,జంగారెడ్డి, కుమార్, సురేశ్, శేఖర్, పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫలహారం బండి ఊరేగింపు



కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: బోనాల సందర్భంగా దత్తాత్రేయ కాలనీలో పాండు గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఫలహారం బండి కార్యక్రమం జరిగింది. ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత రామకృష్ణ గౌడ్, నాయకులు సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటనాయక్, పోశెట్టి గౌడ్, అశోక్ తదితరులు హాజరయ్యారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ రైతు బజార్‌లో కూరగాయల ధరలు. టమాటా రూ. 29, వంకాయ 28, బెండకాయ 55, పచ్చిమిర్చి 65, బజ్జీమిర్చి 50, కాకరకాయ 38, బీరకాయ 40, క్యాబేజి 18, బీన్సు 85, క్యారెట్ 40, గోబిపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 75, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 27, క్యాప్సికం 77, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15 నుంచి 20, అరటికాయ 10 నుంచి 12, చామగడ్డ 28, ముల్లంగి 6 నుంచి 8, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16 నుంచి 20, మునగకాయలు 6 నుంచి 8, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 60, పల్లికాయ 60.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ కాలనీకి చెందిన పూర్ణచందర్‌కు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.14 వేల ఆర్థిక సాయం మంజూరు కాగా సంబంధిత చెక్కును పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బాధితుడికి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్‌రావు, జిల్లా గణేశ్, పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



సభ్యులకు బట్ట సంచులు పంపిణీ చేస్తున్న అన్నెం కోటిరెడ్డి

మోతీనగర్: లయన్స్ క్లబ్ ఆఫ్ సనత్‌నగర్ టీం 19వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం మోతీనగర్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ అన్నెం కోటిరెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు బట్ట సంచులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..లక్ష బ్యాగులు పంపిణీ చేయడమే లక్ష్యంగా పంపిణీ చేస్తున్నానని, రానున్న రోజుల్లో కోటి బ్యాగులు పంపిణీ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నరసింహరాజు, విజయలక్ష్మి, సుధాకర్, రామశాస్త్రి, శ్రీధర్, రామ్ మనోహర్, అమరేందర్ రెడ్డి, లయన్ ప్రఫుల్లారెడ్డి, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులు..

జర ఇటు చూడరూ!

సున్నం చెరువులో తవ్విన గుంతల్లో వర్షం నీరు నిల్వ

- ప్రమాదకరస్థితిలో ఈత కొడుతున్న యువకులు, చిన్నారులు
- సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని బస్తీ, కాలనీవాసుల విన్నపం



సున్నం చెరువులో ఈత కొడుతున్న చిన్నారులు, యువకులు

మోతీనగర్: హైడ్రా ఆవిర్భావం తర్వాత నగరంలో సుమారు 6 చెరువులను సుందరీకరణ చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని అల్లాపూర్, లింగంపల్లి మండలాల పరిధిలోని సున్నం చెరువు సుందరీకరణ పనులు చేపట్టడం హర్షించదగ్గ విషయం. కానీ పనుల్లో భాగంగా చెరువు పూడికతీత సమయంలో ఏర్పడిన గుంతల్లో ఇటీవల వర్షం నీరు నిల్వ ఉన్నది. దీంతో స్థానిక యువకులు, విద్యార్థులు సెక్యూరిటీని దాటుకుని ఇక్కడికి వచ్చి ఈత కొడుతున్నారు. మరోవైపు జేసీబీలు, ట్రాక్టర్లు, భారీ యంత్రాల ద్వారా సుందరీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నప్పటికీ సమీప బస్తీలైన పద్మావతీనగర్, గాయత్రీనగర్, మేరాజ్‌నగర్, అజీజ్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంత కాలనీవాసుల్లోని చిన్నారులు చెరువులో దిగి ప్రమాదకరంగా ఈత కొడుతున్నారు. చెరువు పనులు చేపడుతున్నందుకు సంతోషపడాలో, లేక చిన్నారులు నీటి గుంతలో ప్రమాదకరంగా ఈత కొట్టడం చూసి బాధపడాలో అర్థం కానీ పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. మరోవైపు చెరువు కట్టపై రోడ్డుకిరువైపులా వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండడంతో ఇతర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత హైడ్రా, ఇరిగేషన్, జీహెచ్‌ఎంసీలతో పాటు పలు సంబంధిత శాఖలు ఏదైనా ప్రమాదం జరగక ముందే తక్షణమే స్పందించి చెరువు సుందరీకరణ పనులు పూర్తయ్యేవరకు సెక్యూరిటీ సిబ్బందిని మరింత అప్రమత్తంగా ఉంచాలని సమీప బస్తీ, కాలనీల వాసులు కోరుతున్నారు.

కవులు, కళాకారులు, రచయితల సంక్షేమమే ధ్యేయం



సంస్కార భారతి కూకట్‌పల్లి నూతన కార్యవర్గం

మోతీనగర్: కవులు, కళాకారులు, రచయితల సంక్షేమమే సంస్కార భారతి ధ్యేయమని కూకట్‌పల్లి నియోజకవర్గ సాంస్కర భారతి నూతన అధ్యక్షుడు భోగిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మోతీనగర్ హైరా స్టూడియోలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వద్రేవు శివాజీ మాట్లాడుతూ.. కవులు, కళాకారులు, రచయితలు సమాజంలో జరుగుతున్న మంచి, చెడుల గురించి కవితలు రచించాలని సూచించారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గ సంస్కార భారతి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోతీనగర్‌కు చెందిన భోగిరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రాధాకృష్ణ, రామరాజు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ నిర్మల, కార్యదర్శులుగా శ్రీకర్, నర్మదా, కోశాధికారిగా అనురాధ, మాతృశక్తి జిల్లా కన్వీనర్ లావణ్య, ప్రచార విభాగం గోపీనాథ్, కళా విభాగాలకు కన్వీనర్లుగా శ్రావ్య మానస, దృశ్య విభాగం సరిత, లోక్ కళా విభాగానికి రాజు, సాహిత్య విభాగం మహిపాల్, పురాతత్వ కళా విభాగం సంతోష్, కార్యవర్గ సభ్యులు వాసుదేవన్, రజిని శ్రీకళ, తేజస్వి, ప్రసన్నను ఎన్నుకున్నామని నూతన అధ్యక్షుడు తెలిపారు.

స్నేహపురి కాలనీ సంఘం సర్వసభ్య సమావేశం



మోతీనగర్: మూసాపేట డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. కాలనీలో సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయని వాటికి తక్షణమే మరమ్మతులు చేయిస్తామన్నారు. అలాగే లో ప్రెషర్‌తో తాగునీరు సరఫరా అవుతోందని స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ఊటుకూరు శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారూరి లక్ష్మణ్, శ్రీనివాస్, కోశాధికారి ఆర్. చలమారెడ్డి, ఉపాధ్యక్షుడు ఏ.దశరథ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో 10 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న వివిధ శాఖల అధికారులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధికారులు వినతిపత్రాలు అందజేశారు. టౌన్ ప్లానింగ్ 2, ఇంజినీరింగ్ 6, ఎలక్ట్రికల్ 1 మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు. సాధ్యమైన త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

విద్యుద్దీపాల సమస్యను పరిష్కరించండి

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో నెలకొన్న విద్యుద్దీపాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం బస్తీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చీకటి ప్రాంతాల్లో అదనపు లైట్లు ఏర్పాటు చేయాలని కొత్త లైట్లు అమర్చాలని కోరారు. పలు బస్తీ, కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు కందాడి రామ్‌రెడ్డి, బొల్లు శ్రీనివాసరావు, అబ్దుల్ సలీం, అస్లాం, మల్లేశ్, నరసింహ, నార్లపురం నాగరాజు, కృష్ణ, వెంకటరమణ, అక్బర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



డీసీ ఇస్లావత్‌తో కార్పొరేటర్ సబిహా బేగం, అధ్యక్షులు

గతుకుల రోడ్లకు ప్యాచ్‌వర్కు



మూసాపేట: 'గుంతల రోడ్లు..మర్మతులేవి..?' అనే శీర్షికతో 'సాక్షి' దినపత్రికలో సోమవారం కథనం ప్రచురితం కాగా స్పందించిన అధికారులు మూసాపేట, ఫతేనగర్, బాలాజీనగర్ డివిజన్లలో మరమ్మతులు చేపట్టారు. బాలాజీనగర్ డివిజన్‌లోనే ఒక్కరోజే 22 గుంతల రోడ్లకు మరమ్మతులు చేశామని అధికారులు తెలిపారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రగతినగర్‌లో రోడ్డుకు మరమ్మతు చేయిస్తున్న అధికారులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి



ఆశ ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: సరసమైన ధరలకే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఎల్లమ్మ బండలో ఏర్పాటు చేసిన ఆశ ఆసుపత్రిని కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, జిల్లా గణేశ్, శివరాజ్‌గౌడ్, బోయకిషన్, పోశెట్టి గౌడ్, మహేశ్, గోపాల్, లింగం, ఆదర్శ్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సర్దార్‌పటేల్‌నగర్ శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు అంతరిక్ష వైజ్ఞానిక యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఆయన సాయి లహరిక, శ్యామ్ స్వరూప్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి, సుభాషిణి, ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ పద్మజ, కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ, వెంకటశివ, డీన్, ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్‌లోని బీ బ్లాక్ రోడ్డు నంబర్ 1,2లలో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి సోమవారం వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించేలా చూస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీతో కాలనీ అధ్యక్షుడు ఊట్ల చందారెడ్డి, సభ్యులు

ఆలయ పనులు ప్రారంభం



ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మబండ పరిధిలోని గాంధీనగర్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పోశెట్టి గౌడ్, ప్రభాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆలయ పనుల పరిశీలన

బాలానగర్: డివిజన్‌లోని పురాతన ఆంజనేయ స్వామి ఆలయానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో నిర్మిస్తున్న ప్రహరీ, విగ్రహ ప్రతిష్ఠ దిమ్మ పనులను బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సింగజోగి రామేశ్వర్, బీఆర్‌ఎస్ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, దిట్టకవి గౌతం, మొహమ్మద్ బాబా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.